

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

# ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

హాలియా, నవంబర్ 24: ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శుక్రవారం హాలియా నిర్మల పాఠశాలలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ఓటరు అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య విజయం ప్రజల చైతన్యం మీదనే ఆధారపడుతుందని తెలిపారు. ప్రధాన సెంటర్‌లో ఓటు హక్కు వినియోగంపై ఓటర్లుతో మానవహారం, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్‌కుమార్ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీతో పాటు హాలియా, నందికొండ మున్సిపల్ కమిషనర్లు వీరారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హాలియా మున్సిపల్ మేనేజర్ ఎండీ అజ్గర్, ఎంపీడీఓలు, మున్సిపల్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు ఉన్నారు.

# బడుగులకు అండ దండ గులాబీ జెండా


నిడమనూరులో నమూనా ఈవీఎం చూపి ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్ సతీమణి భవాని

- ఎమ్మెల్యే భగత్ సతీమణి భవాని

నిడమనూరు, నవంబర్ 24: బడుగు వర్గాలకు అండ దండ గులాబీ జెండాయేనని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి నోముల భవాని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దళితవాడ, యాదవ్ బజారులో నోముల భగత్‌కుమార్‌ను గెలిపించాలంటూ ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బడుగుల గొంతుకగా దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహ్మాయ్య వారసుడిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న నోముల భగత్‌కుమార్‌ను ఆశీర్వదించాలని కోరారు. నిడమనూరులో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, తాత్కాలిక స్టేడియం ఏర్పాటు ద్వారా ప్రజల అవసరాలను తీర్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే భగత్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ బొల్లం జయమ్మ, నాయకులు బొల్లం రవియాదవ్, వెంకటేశ్వర్లు, దాసు, కళావతి, కందుల సైదమ్మవెంకటేశ్వర్లు, సైదులు, శ్రీనివాస్‌రావు, భాస్కర్ ఉన్నారు.

# నియోజవర్గానికి జానారెడ్డి చేసిందేమీ లేదు


- రెండున్నరేండ్లలోనే అభివృద్ధి చేశా
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, నవంబర్ 22: జానారెడ్డి 35 ఏండ్లు ఎమ్మెల్యేగా, 16 ఏండ్లు మంత్రిగా ఉండి కూడా నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం అనుముల మండలంలోని తిమ్మాపురం, కాశివారిగూడెం, తిమ్మాపురం, యాచారం, మారేపల్లి, అన్నారం, పులిమామిడి,ముక్కమాల, కుపాసిపల్లి, కేకే కాల్వ, మార్గగడ్డగూడెం, బంటువారిగూడెం, శ్రీనాథపురం, చింతగూడెం, రామడుగు, పాలెంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డితో కలసి ఎన్నికల ప్ర చారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారానికి భారీగా తరలివచ్చారు. మహిళలు బోనాలతో వచ్చి, వి జయ తిలకం దిద్ది, మంగళహారతులతో నోముల భగత్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్‌కుమార్ మాట్లాడుతూ జానారెడ్డి కుటుంబానికి ఎన్నికల వేళనే నియోజకవర్గ ప్రజ లు గుర్తుకొస్తారని ఎద్దేవా చేశారు. మీలో ఒకడిగా ఉన్న నన్ను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం వెనుకబాటుకు జానారెడ్డి కారణమని తెలిపారు. రెండున్నరేండ్లలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలుపు కోసం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలను ప్రలోభాలకు గురిచేయడం హేయమైన చర్య అని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బీఆర్‌ఎస్‌దే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.


యాచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

## సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం, నాగార్జునసాగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు 24గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల ఎంపీపీ సుమతిపురుషోత్తం, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశం, బీఆర్‌ఎస్ పార్టీ మండలఅధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, పోశం శ్రీనివాస్‌గౌగౌడ్,మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండల్, ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య, రాయనబోయిన రామలింగయ్య, చేగొండి కృష్ణ, చాపల వెంకన్న, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ అజ్గర్, కుంటిగొర్ల పాపాయ్య, లక్ష్మణ్‌నాయక్, గోపాల్‌రెడ్డి, ఆవుల సైదులు, ఉడ్తూరి శ్రీనివాసరెడ్డి, పంగ లక్ష్మణ్, ప్రతాఫ్‌రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్‌లు బోప్పని విజయ్, గుండెబోయిన వెంకన్న, రాములు, వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులలు తదితరులున్నారు.





హాలియాలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారానికి హాజరైన జనం


సమావేశంలో మాట్లాడుతున్న నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జానయ్య

# బీఆర్‌ఎస్‌కు మాలల మద్దతు

- నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జానయ్య

త్రిపురారం, నవంబర్ 24: బీఆర్‌ఎస్ పార్టీకే మాలల మద్దతు అని నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కోడిరెక్క నరసింహా ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నోముల భగత్‌కుమార్‌కు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 36 ఏండ్లుగా సాగర్ నియోజకవర్గంలో జానారెడ్డి దళితులకు చేసిందేమి లేదని అన్నారు. మండలంలో ఉన్న మాలలు కారు గుర్తుకు ఓటేసి భగత్‌ను గెలిపిస్తామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నూనె చెన్నాలు, మండలం వెంకట్, పగిడిపల్లి గంగాధర్, శివనేని ఎలక్షన్‌రావు, నీరుడు పద్మాకర్, సైదులు, రాము, శ్రీను, జలంధర్, కోటేష్, యాదయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, నవంబర్ 24: బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని చామలోనిబావి గ్రామం నుంచి 75 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లోకి చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి పాశం గోపాల్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసినా నోముల భగత్‌కుమార్ గెలుపును ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకలు బైరు బలరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భగత్‌ను గెలిపించాలి

త్రిపురారం: ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌మార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పెదవెంకటయ్య కోరారు. శుక్రవారం మండలంలోని రాగడపలో వెంకటయ్య ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ రేవూరి వెన్నెల, మాద ధనలక్ష్మి, నల్లబోతు కాశమ్మరాము, పోశబోయిన సైదయ్య, షేక్ యూసుఫ్, కోనేటి సత్యం, జొన్నలగడ్డ హుస్సేన్, రేవూరి కోటయ్య, రేవూరి ఇద్దయ్య, చింతల శ్రీను, శివ, ఈశ్వరాచారి, చిన సైదయ్య పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే తండాల అభివృద్ధి

పెద్దవూర: బీఆర్‌ఎస్‌తోనే తండాల అభివృద్ధి సాధ్యమని ఉప సర్పంచ్ విజయదస్రూనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోట్టగాని తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈవీఎంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గుర్తు చూపించి ఓటర్లకు అవగాహన కల్పించారు. శివాజీ నాయక్, రవినాయక్, రామరావు, వినోద్ నాయక్, రవీందర్ నాయక్ తదితరులున్నారు.


చామలోనిబావిలో బీఆర్‌ఎస్‌లోకి చేరిన వారితో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి


రాగడపలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు